తపస్య సంవత్సరము 15.04.2015

# అశరీరి, ఆత్మాభిమాని మరియు ఆత్మిక దృష్టి - 3

**1. స్వమానము** – నేను ఆత్మిక పర్వానాను.

**2. యోగాభ్యాసం** –

1. ఆత్మిక దీపము(శివబాబా) పరంధామంలో జ్వాలా రూపంలో ప్రకాశిస్తున్నారు మరియు ఆత్మిక పర్వానా అయిన నన్ను తమ వైపుకు ఆకర్షిస్తున్నారు... నేను వారి ప్రేమలో ఈ దేహం మరియు ప్రపంచాన్ని మర్చిపోయి వారి వైపుకు వెళ్తున్నాను... నా నయనాలు వారి సౌందర్యాన్ని (పరమాత్మ సత్యమ్–శివమ్–సుందరమ్) కన్నార్పకుండా చూస్తున్నాయి... నేను వారి వద్దకు పరంధామానికి చేరుకుని వారు చేసిన ఉపకారాలను గుర్తు చేసుకుంటూ వారి ప్రేమలో లీనమైపోతున్నాను...
2. నేను మాస్టర్ ప్రేమ సాగరుడిని... ప్రేమ సాగరుడైన శివబాబా నుండి అపారమైన ప్రేమను పొందాను... ఇప్పుడు నేను పూర్తి ప్రపంచంలో ఆత్మిక ప్రేమతో నిండిన తరంగాలను వ్యాపింపజేస్తున్నాను...
3. నేను ఆత్మను చేయించేవాడిని... నేను నా కర్మేంద్రియాలతో కార్యాలను చేయిస్తున్నాను... నేను కర్మేంద్రియాలకు వేరుగా ఉన్నాను... ఈ దేహానికి యజమానిని... ఈ అభ్యాసాన్ని/అనుభవాన్ని పెంచుకుంటూ ఉండండి...

**3. ధారణ - ఆత్మిక దృష్టితో అందరినీ సోదరులుగా చూస్తూ ప్రేమపూర్వకంగా వ్యవహరించాలి**

– మనం ఆత్మిక స్థితిలో ఉన్నప్పుడు, అందరినీ ఆత్మిక దృష్టితో చూసినప్పుడు, ఆత్మ మూల స్వభావం ప్రేమ కనుక స్వతహాగానే సర్వులపట్ల ప్రేమ భావం ఉత్పన్నం అవుతుంది మరియు వ్యవహారంలో ప్రేమ సరిత ప్రవహిస్తుంది. మనం ఈర్ష్య, ద్వేష భావాలనుండి ముక్తులవుతాము.

**4. చింతన** -

– యోగం యొక్క ఆవశ్యకత మరియు మహత్వము ఏమిటి?
– యోగ మార్గంలో వచ్చే ఆటంకాలు ఏమిటి?
– యోగం యొక్క చార్టును పెంచడం ఎలా?
– యోగం యొక్క చార్టును పెట్టుకోవడం ఎలా?
– యోగయుక్త ఆత్మల గుర్తులు ఏమిటి?
– యోగి మరియు ప్రయోగి గురించి బాబా చెప్పిన మహావాక్యాలు ఏమిటి?

**5. తపస్వీల కొరకు** – ప్రియమైన తపస్వీకుల్లారా! మన ప్రథమ మరియు అంతిమ అధ్యాయము – ఆత్మ పాఠము. ప్రథమ అధ్యాయంలో మనకు ఆత్మ జ్ఞానం లభించింది మరియు అంతిమ అధ్యాయంలో మనం ఆత్మగా అవ్వాలి. బాబా తమ ప్రతి మురళిలో మనకు ఆత్మ అభిమానిగా అయ్యే పాఠాన్ని చదివిస్తున్నారు. ఈ పాఠము చెప్పని ఒక్క సాకార మురళి కూడా లేదు. ప్రియమైన బ్రహ్మాబాబా కూడా ఈ పాఠాన్ని పూర్తిగా తమలో నింపుకున్నారు. నిజానికి, ఈ ప్రథమ పాఠము మన సాధనకు పునాది వంటిది. కనుక, రండి, మనందరం ఎంతో లోతుగా అశరీరి, ఆత్మ అభిమాని మరియు ఆత్మిక దృష్టిని అభ్యాసిద్దాం.